క్లుప్తంగా

నేడు విద్యుత్‌కు అంతరాయం

హసన్‌పర్తి: చింతగట్టు సబ్‌స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఆదివారం మధ్యాహ్నం 3.30 నుంచి సాయంత్రం 6.30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ ప్రదీప్‌కుమార్ తెలిపారు. నారాయణనగర్, మంత్రపురికాలనీ, బస్వరెడ్డి టౌన్‌షిప్, కిట్స్ కళాశాల, కస్తూరిబాయి స్కూల్, గ్రీన్‌వుడ్, దత్తాత్రేయ కాలనీల్లో విద్యుత్ సరఫరా ఉండదని పేర్కొన్నారు. ఈక్రమంలో వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

నేడు కేయూలో అంబేడ్కర్ జయంతి

కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీలో ఎస్సీ, ఎస్టీ సెల్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతి వేడుకలను పరిపాలన భవనంలోని సెనెట్‌హాల్‌లో ఈనెల 14న ఉదయం 11గంటలకు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ముఖ్యఅతిథిగా కేయూ వీసీ ప్రొఫెసర్ తాటికొండ రమేష్ హాజరవుతారని, అంబేడ్కర్ థియరీ అండ్ ప్రాక్టీస్ అనే అంశంపై కేయూ దూరవిద్య కేంద్రం మాజీ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎర్రగట్టు స్వామి కీలకోపన్యాసం చేస్తారని పేర్కొన్నారు.

నేడు పబ్లిక్‌గార్డెన్‌లో డ్రాయింగ్ పోటీలు

హన్మకొండ చౌరస్తా: హాస్యనటుడు చార్లీచాప్లిన్ జయంతిని పురస్కరించుకుని రోజా క్రియేషన్స్, సాగంటీస్ ఆర్ట్స్ అకాడమీల సంయుక్త ఆధ్వర్యంలో హనుమకొండలోని పబ్లిక్‌గార్డెన్‌లో ఆదివారం డ్రాయింగ్ పోటీలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు శ్యామ్, మంజుల శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 9నుంచి 11 గంటల వరకు నిర్వహించనున్న చిత్రకళా పోటీల్లో విజేతలకు చార్లీ చాప్లిన్ జయంతి వేడుకల్లో అవార్డులు, పాల్గొన్న ప్రతిఒక్కరికీ సర్టిఫికెట్లు అందజేయనున్నట్లు పేర్కొన్నారు. వివరాలకు 98494 04582, 81436 43337 నంబర్లలో సంప్రదించాలని వారు కోరారు.

తెలుగులో గురుగ్రంథ్ సాహెబ్



నయీంనగర్: సిక్కు మతం పవిత్ర గ్రంథం గురుగ్రంథ్ సాహెబ్‌ను వాణిజ్య పన్నుల శాఖ వరంగల్, డిప్యూటీ కమిషనర్ పెద్ది వెంకటేశం , సీనియర్ అసిస్టెంట్ రవికిరణ్ కలిసి తెలుగులోకి అనువదించారు. తెలుగు అనువాదం ఖల్సా సజ్నా దివస్ (వైశాఖి) సందర్భంగా హనుమకొండ కిషన్‌పుర గురుద్వారా సాహెబ్‌లో గురుద్వారా గ్రంథి ఎస్.నైన్‌కమల్ సింగ్, అధ్యక్షుడు ఎస్.మహేందర్ సింగ్, సభ్యులు ఎస్.అమన్‌దీప్ సింగ్, ఎస్.నరేందర్ సింగ్, అర్జున్ సింగ్ సమక్షంలో శనివారం వెల్లడిచేశారు. ఈ సందర్భంగా గురుద్వారా సాహెబ్‌లో పెద్ది వెంకటేశంను సన్మానించారు.

భాషోపాధ్యాయులకు సన్మానం

విద్యారణ్యపురి: హనుమకొండలోని కాజీపేట ఫాతిమా హైస్కూల్‌లో టెన్త్‌స్పాట్ వాల్యూయేషన్ క్యాంపులో చివరిరోజు ముగ్గురు తెలుగు భాషోపాధ్యాయులను శనివారం సన్మానించారు. సీనియర్ స్కూల్‌అసిస్టెంట్ కందుకూరి దేవదాస్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఆర్.సదానందం, సిద్దంకి బాబు, బి.శ్రీనివాసాచారిని సన్మానించారు. 2024లో వారు ఉద్యోగ విరమణ పొందబోతున్న సందర్భంగా ఆనవాయితీగా వారిని సన్మానించినట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో ఏసీసీ చలపతిరావు, చీఫ్ ఎగ్జామినర్లు సదానందం, దామెర భిక్షపతి, రవీందర్‌రాజు, రఘుశర్మ, బి.రాజు, కె.రాజు, రమేష్, అసిస్టెంట్ ఎగ్జామినర్లు డాక్టర్ భారత కృష్ణమూర్తి, రోహిణి దేవి, కరుణశ్రీ,, అనురాధ, శోభారాణి, లింగారావు, మహేందర్, రాజు, విష్ణుమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

పుస్తకం ఆవిష్కరణ



కరీమాబాద్: ప్రబీర్ పుర్కాయస్తా జీవితానికి సంబంధించిన 'అలుపెరుగని పోరాటం' పుస్తకాన్ని వరంగల్ సీపీఎం కార్యాలయంలో పార్టీ జాతీయ నాయకుడు నాగయ్య శనివారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు రంగయ్య, రామస్వామి, బాబు, సమ్మయ్య, రత్నమాల, కుమారస్వామి పాల్గొన్నారు.

అభయాంజనేయ ఆలయంలో లక్ష పుష్పార్చన



కాజీపేట: కాజీపేట జూబ్లీమార్కెట్ ఆవరణలోని అభయాంజనేయస్వామి దేవాలయంలో పండితులు సీతారాముల ఉత్సవ విగ్రహాలకు శనివారం రాత్రి లక్షపుష్పార్చన జరిపించారు. ఆలయ ప్రధాన పూజారి జాగర్లపూడి శ్రీనివాస్‌శర్మ ఆధ్వర్యంలో వివిధ ప్రాంతాల నుంచి తెప్పించిన పుష్పాలతో పండితులు అభిషేకం చేయించారు. భక్తులతో దేవతామూర్తుల విగ్రహాలకు పూజ చేయించారు.

సామాజిక న్యాయం కోసం ఉద్యమించాలి



కేయూలో సంఘీభావ నిధి సేకరిస్తున్న నాయకులు



హన్మకొండ చౌరస్తా: ప్రభుత్వ ప్రసూతి ఆస్పత్రిలో..



హసన్‌పర్తి: నిధులు సేకరిస్తున్న నాయకులు



వరంగల్ చౌరస్తా: వరంగల్ స్టేషన్ రోడ్డులో..

కేయూ క్యాంపస్: బీజేపీ పాలనలో దేశంలో సామాజిక అసమానతలు పెరిగిపోతున్నాయని, ఈక్రమంలో సామాజిక న్యాయం కోసం కార్మిక వర్గం ఐక్యంగా ఉద్యమించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ పిలుపునిచ్చారు. సామాజిక ఉద్యమాలు నడిపిన జ్యోతిరావు పూలే, బాబు జగ్జీవన్‌రావు, డాక్టర్ బీఆర్.అంబేడ్కర్, బీటీ.రణదివే లాంటి మహోన్నతులు పుట్టిన ఏప్రిల్ నెలలో సామాజిక న్యాయం, అసమానతలు లేని సమాజం కోసం సీఐటీయూ దేశ వ్యాపితంగా ఉద్యమాలు చేస్తోందని వివరించారు. కాకతీయ యూనివర్సిటీలో సామాజిక ఉద్యమాలు నపడటం కోసం ఉద్యోగుల, కార్మికుల వద్ద నుంచి సంఘీభావ నిధి సేకరణ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు మెట్టు రవి, రాంచందర్, సందీప్‌రాజు, దేశిని రవికుమార్ పాల్గొన్నారు.

సీఐటీయూ సంఘీభావ నిధి సేకరణ

హన్మకొండ చౌరస్తా: బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి పనిచేస్తున్న గిరిజన, కులవివక్ష లాంటి సంఘాలకు ఆర్థికంగా చేయూతనందించేందుకు ప్రతిఏటా ఏప్రిల్‌లో సామాజిక సంఘీభావ నిధిని సేకరిస్తున్నట్లు సీఐటీయూ రాష్ట్ర నాయకురాలు మాధవి తెలిపారు. హనుమకొండలోని ప్రభుత్వ ప్రసూతి ఆస్పత్రిలో కార్మికుల నుంచి నిధిని శనివారం సేకరించారు. కార్యక్రమంలో జీఎంహెచ్ సీఐటీయూ నాయకులు అనిల్, కళావతి, కోమల, పుష్ప, రాజు తదితరులు పాల్గొన్నారు.

నీళ్లు అడిగినందుకు దాడి చేశారు

హసన్‌పర్తి: ఆనాడు నీళ్లు అడినందుకు అవమానపరిచిన అగ్రవర్గాలు.. నేడు దాహం తీర్చుకోవడానికి తాగునీరు అడినందుకు పరకాలలో ఓ మున్సిపల్ సఫాయి కార్మికురాలిపై దాడి చేశారని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు టి.ఉప్పలయ్య ధ్వజమెత్తారు. దళిత, గిరిజన మహిళలపై జరుగుతున్న కులవివక్ష, అంటరానితనం, దాడులు, దౌర్జన్యాలకు వ్యతిరేకంగా, బీఆర్.అంబేడ్కర్ జయంతి వారోత్సవాలను పురస్కరించుకుని సామాజిక ఉద్యమాలకు సంఘీభావ నిధి సేకరణ కార్యక్రమాన్ని శనివారం చేపట్టారు. మున్సిపల్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు బరుపట్ల మహేష్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

మనువాదాన్ని ఓడిద్దాం..

వరంగల్ చౌరస్తా: మనువాదాన్ని ఓడించాలని, రాజ్యాంగాన్ని గెలిపించాలని సీఐటీయూ నాయకులు కోరారు. వరంగల్ స్టేషన్ రోడ్డులోని బాపూజీ కమ్యూనిటీ హాల్‌లో జ్యోతిరావు పూలే, అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి శనివారం నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గున్నాల ప్రభాకర్, ఉపేందర్, అప్పాజీవాణి, మద్దూర్ రవీందర్, యాకూబ్ పాషా, అడ్డగట్ల మురళి, వేముల పెంటయ్య, లక్ష్మి, ఎల్లమ్మ, రాజ్‌కుమార్, మహబూబ్ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి అగ్నిమాపక వారోత్సవాలు



మాట్లాడుతున్న డీఎఫ్‌ఓ భగవాన్‌రెడ్డి

వరంగల్: ఈనెల 14నుంచి 20వ తేదీ వరకు నిర్వహించనున్న అగ్నిమాపక వారోత్సవాలను విజయవంతం చేయాలని వరంగల్ డివిజనల్ ఫైర్ ఆఫీసర్ ఎం.భగవాన్‌రెడ్డి పిలుపునిచ్చారు. మట్టెవాడలోని అగ్నిమాపక కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారోత్సవాల వివరాలను ఆయన వెల్లడించారు. ప్రతిఏటా విధి నిర్వహణలో మృతి చెందిన వారిని స్మరించుకుంటూ వారికి సంతాపం తెలుపుతూ ఈ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. వారోత్సవాల్లో భాగంగా 14న అగ్నిమాపక యాంత్రాలను ప్రదర్శన, 15న రద్దీ ప్రాంతాలైన బస్ స్టేషన్లు, రైల్వేస్టేషన్లు, పార్కులు, మార్కెట్లు, స్లమ్ ఏరియాల్లో ప్రమాదాలపై అవగాహన, జిల్లా కేంద్రంలో 3కే రన్, 16న అగ్నిప్రమాదాలపై అవగాహన, అపార్టుమెంట్లు, కాలనీల్లో ఎల్పీజీ, విద్యుత్ పరికరాలపై అవగాహన, 17న హాస్పిటల్స్‌లో అగ్నిప్రమాద నివారణపై పెట్రోల్ పంపులు, గ్యాస్ గోదాముల్లో ఫైర్ డ్రిల్, అవగాహన, 19న ఫంక్షన్‌హాళ్లు, విద్యాసంస్థలు, మల్టిప్లెక్స్, సినిమా థియేటర్లలో అవగాహన సదస్సులు, 20న వర్క్‌షాపులు, సెమినార్లు ప్రమాదాలపై నిర్వహిస్తామని వివరించారు.

విధుల్లో అలసత్వం వహించొద్దు



సమావేశంలో మాట్లాడుతున్న డీసీపీ రవీందర్

మామునూరు: పోలీసులు విధుల పట్ల అలసత్వం వహించొద్దని, ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరిగేలా చూడాలని వరంగల్ ఈస్ట్ జోన్ డీసీపీ రవీందర్ ఆదేశించారు. మామునూరు సబ్ డివిజన్ ఏసీపీ కార్యాలయంలో ఏసీపీ తిరుపతి అధ్యక్షతన జరిగిన శనివారం సమావేశంలో డీసీపీ మాట్లాడుతూ నియోజకవర్గాల్లో ఎన్నికల కోడ్‌ను పక్కా అమలు చేయాలని, ప్రజలు నిర్భయంగా ఓటు వేసేలా చూడాలని సూచించారు. సమస్యాత్మక గ్రామాలపైన దృష్టి సారించాలని, ప్రజల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించాలని అన్నారు. సమావేశంలో ఇన్‌స్పెక్టర్లు రవికుమార్, శ్రావణ్‌కుమార్, రమేష్, శ్రీనివాస్, ఎస్సైలు అనిల్, వెంకన్న, నరేష్, కృష్ణవేణి, ప్రవీణ్, వెంకన్న, శ్రీకాంత్, రైటర్లు విజేందర్, శ్రావణ్, కరుణాకర్ పాల్గొన్నారు.

సైబర్ మోసాలపై అవగాహన అవసరం



సదస్సులో మాట్లాడుతున్న విజయ్‌కుమార్

హన్మకొండ: విద్యార్థులు బాలల హక్కులు, సైబర్ మోసాలపై అవగాహన కలిగి ఉండాలని సైబర్ క్రైమ్ ఏసీపీ విజయ్ కుమార్ సూచించారు. హనుమకొండ సుబేదారిలోని ఎఫ్ఎంఎం సాంఘిక సేవా సంస్థ ఆధ్వర్యంలో యూత్ అడ్వకేట్స్‌కు అడ్వకసీ యాక్షన్ అండ్ ఎస్ఆర్‌హెచ్‌ఆర్ అనే అంశంపై శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ అన్నమనేని అనిల్ చందర్‌రావు మాట్లాడుతూ రక్షణ, సంరక్షణ అవసరమైన పిల్లలను గుర్తించి వారి సమాచారాన్ని చైల్డ్ హెల్ప్‌లైన్ 1098కు కాల్ చేస్తే వారి పునరావాసం కోసం బాలల రక్షణ సమితి తగిన చర్యలు తీసుకుంటుందని వివరించారు. శాయంపేట పట్టణ ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మౌనిక, ఎఫ్ఎంఎం సాంఘిక సేవా సంస్థ ప్రోగ్రాం ఆఫీసర్ ఎర్ర శ్రీకాంత్, ప్రోగ్రాం మేనేజర్ బత్తుల కరుణ, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు డాక్టర్ పరికి సుధాకర్, చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి ఎస్.ప్రవీణ్ కుమార్, చైల్డ్ హెల్ప్‌లైన్ కోఆర్డినేటర్ ఎస్.భాస్కర్ పాల్గొన్నారు.

ఆరోగ్య రంగంలో ఫార్మసిస్టుల పాత్ర కీలకం



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న వైద్యులు, అధ్యాపకులు

విద్యారణ్యపురి / హన్మకొండ కల్చరల్: రోగులకు ఫార్మసిస్టే తొలి వైద్యుడని, వైద్య ఆరోగ్య రంగంలో ఫార్మాసిస్టు పాత్ర ఎంతో కీలకమైనదని కాకతీయ యూనివర్సిటీ ఫార్మసీ కళాశాల డీన్ ప్రొఫెసర్ గాదె సమ్మయ్య అన్నారు. హనుమకొండలోని వాగ్దేవి విద్యాసంస్థల వాగ్దేవి కాలేజ్ ఆఫ్ ఫార్మసీలో అధ్యాపకులు డాక్టర్ శరవణభవ, వెంకటేశ్వర్లు రచించిన టెక్స్ట్‌బుక్ ఆన్ క్లినికల్ రీసెర్చ్ పుస్తకాన్ని కళాశాలలో శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో సమ్మయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. వందశాతం ఫార్మసిస్టుల చేత ఔషధాలు డిస్పెన్సస్ చేస్తే ప్రజల ఆరోగ్యానికి భద్రత ఉంటుందని అభిప్రాయపడ్డారు. ఫార్మసిస్టు కోర్సు పూర్తిచేసిన విద్యార్థులు తమ సర్టిఫికెట్‌ను అద్దెకు ఇవ్వకూడదని సూచించారు. కార్యక్రమంలో ఎంజీఎం ఆస్పత్రి సూపరింటెండెంట్ చంద్రశేఖర్, కేయూ ఫార్మసీ కళాశాల ప్రొఫెసర్ నర్సింహారెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ చల్లా శ్రీనివాస్‌రెడ్డి, ప్రముఖ ఫిజీషియన్ డాక్టర్ శివసుబ్రహ్మణ్యం, ప్రముఖ కార్డియాలజిస్టు మమతారెడ్డి, న్యూరో సైకియాట్రిస్టు మానస సౌమ్య, భద్రకాళి దేవస్థానం ప్రధాన అర్చకుడు భద్రకాళి శేషు, శ్రీదేవి, సహజ, వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌రెడ్డి, డాక్టర్ దేవేందర్‌రెడ్డి, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ వాణీదేవి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఓబీసీ మోర్చా ముఖ్య భూమిక పోషించాలి



మాట్లాడుతున్న సంజయ్

దేశాయిపేట / హన్మకొండ: రానున్న లోక్‌సభ ఎన్నికల్లో ఓబీసీ మోర్చా ముఖ్య భూమిక పోషించాలని బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంజయ్ గనాటి పిలుపునిచ్చారు. దేశాయిపేట రోడ్డులోని పార్టీ కార్యాలయం, హనుమకొండ హంటర్ రోడ్డులలో శనివారం జరిగిన సమావేశాల్లో సంజయ్ మాట్లాడారు. ఆయా సమావేశాల్లో వరంగల్ జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు కందిమల్ల మహేష్, పార్లమెంట్ ప్రభారీ వినయ్‌కుమార్, వరంగల్ జిల్లా పార్టీ అధ్యక్షుడు గంట రవికుమార్, ఉపాధ్యక్షుడు వెంకటేష్, కోట సతీష్, పోశాల సతీష్, ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి పెద్దురి రాజు, పంజాల రాము, వరంగల్ తూర్పు నియోజకవర్గ కోఆర్డినేటర్ కోమాకుల నాగరాజు, బీజేపీ హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు బెజ్జంకి పూర్ణాచారి పాల్గొన్నారు.

చట్ట సభల్లో బీసీల వాటా సాధించాలి



నివాళులర్పిస్తున్న ప్రజా సంఘాల నాయకులు

హన్మకొండ: బీసీల సర్వతోముఖాభివృద్ధికి సరిపోయే నివేదికను అందించిన బీపీ.మండల్‌ను ఆదర్శంగా తీసుకుని చట్టసభల్లో బీసీలకు వాటా సాధించాలని ఆల్ ఇండియా ఓబీసీ జేఏసీ చైర్మన్ సాయిని నరేందర్ సూచించారు. హనుమకొండలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద బీపీ.మండల్ 42వ వర్ధంతిని శనివారం జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల్ చిత్రపటానికి ప్రజా సంఘాల నాయకులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా సాయిని నరేందర్ మాట్లాడుతూ మహాత్మా జ్యోతిబాపూలే మొదలు బీపీ.మండల్ వరకు ఎంతోమంది మహనీయులు చేసిన త్యాగాలు, పోరాటాల వల్ల బీసీలకు కొన్ని హక్కులు వచ్చాయని గుర్తుచేశారు. విముక్త చిరుతల కక్షి రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ జిలుకర శ్రీనివాస్, రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు మచ్చ దేవేందర్, రజక రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు చాపర్తి కుమార్ గాడ్గే, నాయకులు సింగారపు అరుణ, ఎడ్ల అర్జున్, పుట్ట రవి, తాడూరి మోహన్, బిరుదురాజు శ్రీధర్ రాజు, జగన్, శ్రావణ్‌కుమార్ పాల్గొన్నారు.

17న శ్రీరామ నవమి వేడుకలు



మాట్లాడుతున్న నెల్లూరి శ్రీనివాసరావు

కరీమాబాద్: ఈనెల 17వ తేదీన 43వ డివిజన్ పరిధిలోని గణేష్‌నగర్‌లో అభయాంజనేయస్వామి మందిరంలో శ్రీరామనవమి వేడుకలను నిర్వహించనున్నట్లు అభయాంజనేయస్వామి నిర్మాణ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు నెల్లూరి శ్రీనివాసరావు, సుతారి రాజు తెలిపారు. గణేష్‌నగర్‌లో శనివారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఉదయం సీతారామచంద్రస్వామి కల్యాణోత్సవం భక్తిశ్రద్ధలతో నిర్వహించనున్నట్లు తెలిపారు. రాములవారి కల్యాణ మహోత్సవం అనంతరం అన్నప్రసాద వితరణ, సాయంత్రం ఊరేగింపు ఉంటుందన్నారు. కార్యక్రమంలో చిన్నాల రాధాకిషన్, గుగులోత్ విజయ్, అలువాల సారంగం, లక్ష్మీనారాయణ, రవీందర్, రవిబాబు, కె.రాకేష్, శ్రీనివాస్, రంజిత్, రవి, రాజేష్, రాకేష్, శంకర్ పాల్గొన్నారు.

హన్మకొండ చౌరస్తా: ఈనెల 17వ తేదీన హనుమకొండ 5వ డివిజన్ పరిధిలోని వినాయకనగర్ లేన్ -4లోని స్వయంభూ వరసిద్ధి వినాయక మందిరంలో శ్రీరామనవమి వేడుకలను నిర్వహించనున్నట్లు కాలనీ అభివృద్ధి కమిటీ బాధ్యులు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. వినాయక్ కాలనీ వాసులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

లైబ్రరీసైన్స్ కోర్సుతో ఉపాధి అవకాశాలు



మాట్లాడుతున్న వీసీ, పక్కన రిజిస్ట్రార్, అధ్యాపకులు

కేయూ క్యాంపస్: లైబ్రరీసైన్స్ కోర్సుతో ఉపాధి అవకాశాలు మెండుగా ఉన్నాయని కాకతీయ యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ తాటికొండ రమేష్ తెలిపారు. కాకతీయ యూనివర్సిటీలోని దూరవిద్య కేంద్రం డైరెక్టర్ ప్రొఫెసర్ రాంచంద్రం అధ్యక్షతన శనివారం నిర్వహించిన లైబ్రరీ సైన్స్ నూతన బ్యాచ్ కాంటాక్ట్ కౌన్సెలింగ్ తరగతుల ప్రారంభ సమావేశంలో వీసీ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. 1989 నుంచి నిరాటంకంగా ఈ కోర్సు కొనసాగుతోందని, ఇతర కోర్సులకు భిన్నంగా నిర్వహణ ఉంటోందని వివరించారు. కేవలం ఉద్యోగ, ఉపాధి పొందటమే కాకుండా నిత్యజీవితంలో ఈ కోర్సు ఉపయుక్తంగా ఉంటుందని చెప్పారు. కేయూ రిజిస్ట్రార్ మల్లారెడ్డి, లైబ్రరీసైన్స్ విభాగం అధిపతి డాక్టర్ రాధికారాణి, ప్రొఫెసర్లు వాసుదేవరెడ్డి, అంజయ్య, కృష్ణమాచార్య, డాక్టర్ జగదీష్, డాక్టర్ రవి పాల్గొన్నారు.

సంక్షిప్తంగా

కాంగ్రెస్‌ను ఓడించండి

నయీంనగర్: వరంగల్ ఎంపీ టికెట్‌ను కాంగ్రెస్ పార్టీ మాదిగలకు ఇవ్వకుంటే ఆ పార్టీని ఓడించాలని టీఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు బొట్ల భిక్షపతి మాదిగ పిలుపునిచ్చారు. హనుమకొండ ప్రెస్‌క్లబ్‌లో శనివారం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాదిగలను గుర్తించడంలో కాంగ్రెస్ పార్టీ విఫలమైందని ఆరోపించారు. ఇందిరాగాంధీ హయాం నుంచి కాంగ్రెస్ పార్టీతోనే మాదిగలు ఉన్నారని గుర్తుచేశారు. మాదిగలతోనే తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని చెప్పారు. రాష్ట్రంలో, వరంగల్ జిల్లాలో అధిక జనాభా ఉన్న మాదిగలను కాదని మాలలకు టికెట్ ఇచ్చి మాదిగలను కాంగ్రెస్ పార్టీ మోసం చేస్తోందని వాపోయారు. సమావేశంలో రఘు, దామోదర్, రవి, స్వామి, శోభన్ తదితరులు పాల్గొన్నారు.

హనుమాన్ యాత్రను విజయవంతం చేయాలి

రామన్నపేట: ఈనెల 23వ తేదీన వరంగల్ నగరంలో విశ్వహిందు పరిషత్, భజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న వీర హనుమాన్ ద్విచక్ర విజయ యాత్రను విజయవంతం చేయాలని విశ్వహిందు పరిషత్ వరంగల్ ప్రకాండ అధ్యక్షుడు బొమ్మ నాగరాజు పిలుపునిచ్చారు. ఈమేరకు విజయయాత్ర పోస్టర్లను మట్టెవాడలోని భోగేశ్వరస్వామి దేవాలయంలో శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంగంపేట మహంకాళి దేవాలయం నుంచి హనుమకొండ పద్మాక్షి గుట్ట వరకు విజయయాత్ర ద్విచక్రవాహన ర్యాలీ కొనసాగుతుందని వివరించారు. కార్యక్రమంలో రుషికుమార్, సాయిరాం, కిశోర్ ఆనంద్, సతీష్‌షా, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

అశోక్ మృతి కార్మికోద్యమానికి తీరనిలోటు

ఖిలా వరంగల్: కార్మిక నేత నర్ర అశోక్ అకాల మృతి కార్మిక, ప్రజా ఉద్యమాలకు తీరని లోటని ఎంసీపీఐ (యూ) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. ఖిలా వరంగల్ తూర్పు కోటలోని ఏఐటీయూసీ నేత నర్ర అశోక్ శనివారం తెల్లవారుజామున అనారోగ్య సమస్యలతో మృతి చెందారు. ఈమేరకు ఆయన మృతదేహాన్ని ఎంసీపీఐ నేతలు నర్ర ప్రతాప్, సామాజిక న్యాయవేదిక జిల్లా కార్యదర్శి అచ్చ వినోద్‌కుమార్, బిల్లా శ్రీకాంత్, కార్పొరేటర్ వేల్పుగొండ సువర్ణ, బోగి సురేష్ తదితరులు సందర్శించి భౌతికాయంపై పూలమాలలు ఉంచి నివాళులర్పించారు. పార్టీ కార్యవర్గ సభ్యుడు గోనె కుమారస్వామి, మంద రవి, నగర కార్యదర్శి సుంచు జగదీశ్వర్, బాబురావు, వంగల కందికొండ కుమారస్వామి, రాయినేని ఐలయ్య, జటబోయిన నరసయ్య, రాజేందర్, అశోక్ పాల్గొన్నారు.

ఫలణి సేవాదళ్ ఆధ్వర్యంలో చలివేంద్రం

వరంగల్: ఫలణి సేవాదళ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు ఫలణి సేవాదళ్ ఫౌండేషన్ అధ్యక్షుడు బొడ్ల రవీంద్రనాథ్ తెలిపారు. అనంతరం, ఆరుగురు పేద మహిళలకు కుట్టుమిషన్లను పంపిణీ చేసినట్లు సభ్యుడు పుల్లూరు మధు తెలిపారు. కార్యక్రమంలో పబ్బతి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

ఎరుకల నాయకుడినే చైర్మన్‌గా నియమించాలి

హన్మకొండ చౌరస్తా: తెలంగాణ రాష్ట్ర ఎరుకుల కార్పొరేషన్ చైర్మన్‌గా విద్యావంతులైన ఆదివాసీ ఎరుకుల నాయకులకు మాత్రమే అవకాశం కల్పించాలని తెలంగాణ ఎరుకుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లోకిని రాజు కోరారు. హనుమకొండలోని పబ్లిక్‌గార్డెన్‌లో ఉమ్మడి వరంగల్, కరీంనగర్ జిల్లాల ముఖ్య నాయకుల సమావేశం శనివారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఎరుకుల జాతిని గుర్తించి విద్యా, వైద్యం ఉద్యోగ, ఉపాధి, ఆర్థిక, సామాజిక న్యాయంతో పాటు రాజకీయ ప్రాధాన్యం కల్పించాలని సూచించారు. రాష్ట్రంలోని ఎరుకుల అభివృద్ధికి రూ.500లకోట్లతో కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరారు. సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కోనేటి రాజు, కేతిరి రాజశేఖర్, నాయకులు లోకిని సమ్మయ్య, మానుపాటి రమేష్, భువనాద్రి రంజిత్, ప్రశాంత్, దుగ్యాల రమేష్, చందర్, రవీందర్, పల్లకొండ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతున్న వృద్ధురాలి మృతి

హసన్‌పర్తి: అనారోగ్య సమస్యలతో బాధపడుతూ క్రిమిసంహారక మందు తాగిన ఓ వృద్ధురాలు చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి శనివారం మృతి చెందింది. పోలీసుల కథనం ప్రకారం సీతంపేటకు చెందిన బండారి కనకమ్మ (62)కొంతకాలంగా కడుపునొప్పితో బాధపడుతోంది. వైద్యం తీసుకున్నప్పటికీ వ్యాధి నయం కాకపోవడంతో జీవితంపై విరక్తి చెంది ఈనెల 10న ఇంటిలో క్రిమిసంహారక మందు తాగింది. చికిత్స నిమిత్తం ఆమెను ఎంజీఎం ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ శనివారం మృతి చెందింది. మృతురాలి కుమారుడు బండారి తిరుపతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అశోక్ తెలిపారు.

సభ్యుల అభ్యున్నతికి కృషి చేయాలి

ఖిలా వరంగల్: లారీ సప్లయ్ అసోసియేషన్ సభ్యుల అభ్యున్నతికి కృషి చేయాలని లారీ సప్లయ్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొండా సత్యనారాయణ కోరారు. ఈమేరకు మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావును శనివారం కలిసి పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు.

పీఠాధిపతి ఉబేద్ బాబాను కలిసిన జబ్బార్

ఖిలా వరంగల్: కరీమాబాద్ ఉర్సు దర్గా పీఠాధిపతి ఉబేద్‌బాబాను తవక్కల్ వెల్ఫేర్ ట్రస్టు ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు ఎంఏ.జబ్బార్ శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఉబేద్ బాబాకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో చాంద్‌పాషా, అమ్జద్, హసన్ అలీబేగ్, మాషుక్, సలావుద్దీన్, అమీర్, జమీల్ తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్‌లోకి కొత్త పల్సర్ 150 అప్‌గ్రేడ్ మోడల్



బైక్ కీని అందిస్తున్న షోరూం జీఎం గిరిధర్

వరంగల్: మార్కెట్‌లోకి కొత్త పల్సర్ 150 అప్‌గ్రేడ్ మోడల్‌ను ప్రపంచ ప్రముఖ టూ వీలర్ మోటార్ సైకిళ్ల కంపెనీ విడుదల చేసిందని వరంగల్ అనిక బజాజ్ షోరూం జీఎం గిరిధర్ తెలిపారు. వరంగల్ షోరూంలో శనివారం బైక్‌ను ప్రారంభించి వినియోగదారుడికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కొత్త మోడల్ పల్సర్–150 ధర రూ.1,12,301 (ఎక్స్‌షోరూం) ఉంటుందని తెలిపారు. బ్లూటూత్, యూఎస్‌బీ, డిజిటల్ కన్సోల్‌తో పాటు బ్లాక్ రెడ్, బ్లాక్ సిల్వర్, బ్లాక్ బ్లూ రంగుల్లో బైక్‌లు లభ్యమవుతాయని చెప్పారు. షోరూం సిబ్బంది, వినియోగదారులు పాల్గొన్నారు.

ఆకట్టుకుంటున్న నేషనల్ ఎక్స్‌పో



హన్మకొండ: హనుమకొండ నక్కలగుట్టలోని హరిత కాకతీయ హోటల్‌లో ఏర్పాటు చేసిన నేషనల్ సిల్క్ ఎక్స్‌పో నగరవాసులను ఆకట్టుకుంటోంది. దేశం నలుమూలల నుంచి తీసుకువచ్చిన వివిధ రకాల వస్త్రాలు మహిళల మనస్సును దోచేస్తున్నాయి. సహజ నారపట్టు, బనారస్, కాంజీపురం, బిహార్ టస్సర్, పశ్చిమ బెంగాల్ బైల బలుచారి, ఢకాయి జమార్థనీ, మట్కా సిల్క్, ఛత్తీస్‌గఢ్ కోస, గుజరాత్ పటోల, బంధిని, టస్సార్, కాంతా, హ్యాండ్ ప్రింటెడ్, ధర్మవరం, చందేరీ, ఎరి, హ్యాండ్ బ్లాక్ ప్రింటెడ్ కలంకారి చీరలు, డ్రెస్ మెటీరియల్‌తో పాటు అనేక సర్టిఫైడ్‌న్యూస్ సిల్క్ ఉత్పత్తుల తయారీదారులందరు ఒకేచోట వస్త్రాల ప్రదర్శన, అమ్మకాలు చేపట్టారని నిర్వాహకులు తెలిపారు. ఈ ప్రదర్శన, అమ్మకాలు ఈనెల 17వ తేదీ వరకు కొనసాగనున్నట్లు వివరించారు.

బొడ్రాయి ప్రతిష్ఠాపన



వరంగల్: 14వ డివిజన్ ఎస్ఆర్‌నగర్‌లో నూతనంగా నిర్మించిన అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన, భూలక్ష్మి సమేత భువనేశ్వర స్వామి నాభిశిల బొడ్రాయి ప్రతిష్ఠాపన మహోత్సవాన్ని శనివారం కనులపండువగా నిర్వహించారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు, వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి అరూరి రమేష్ పాల్గొని పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రతిష్ఠాపన కమిటీ సభ్యులు కేతిరి రాజశేఖర్, ముడుసు నర్సింహ, అంబాల సత్యం, పసులాది మల్లయ్య, తాళ్లపల్లి రోహల, స్టాలిన్, కె.రాజు, దామెర కృష్ణ, ఆడెపు అశోక్ పాల్గొన్నారు.

బియాబానీ దర్గాలో ఈద్ మిలాప్



కాజీపేట రూరల్: కాజీపేట హజ్రత్ సయ్యద్‌షా అబ్జల్ బియాబానీ దర్గాలో దరగ్ పీఠాధిపతి, రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ ఖుస్రూపాషా ఆధ్వర్యంలో ఈద్ మిలాప్ కార్యక్రమాన్ని శనివారం రాత్రి నిర్వహించారు. ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కడియం శ్రీహరి, రేవూరి ప్రకాశ్‌రెడ్డి, గండ్ర సత్యనారాయణరావు, కేఆర్.నాగరాజు, వరంగల్ డీసీసీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి కడియం కావ్య, భక్తియార్ బియాబానీ, నాయకులు అజీజ్‌ఖాన్, అబుబక్కర్, ఆనంద్‌రావు, సునీత, ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.